## :: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (22.11.2020)

**01.** పల్లవి : పూజలందరు జేసేదే పుష్ప యాగము ।
ఆజి నర్జునుడు చేసినదే పుష్ప యాగము ॥ ॥ పూజలందరు ॥

**02.** చరణం : మొదల శ్రీసతి చేతి మోహన కమలమే ।
పొదల నీ కెపుడును పుష్ప యాగము ।
గుదిగొన మిమ్మిద్దరి గూడించే మరువిరులు ।
పొదిగి పూజించిన పుష్ప యాగము ॥ ॥ పూజలందరు ॥

**03.** చరణం : మాలాకారుండిచ్చిన మధురలో పూదండ ।
పోలింప నీకు నదె పుష్ప యాగము ।
కేలితో నారదుడొసగిన పారిజాతము ।
భూలోకమున నీకు పుష్ప యాగము ॥ ॥ పూజలందరు ॥

**04.** చరణం : తొరలి అలమేల్మంగ తురుమున విరులే నీకు ।
పొరసి నీ పురముపై పుష్ప యాగము ।
సిరులతో మునులెల్ల శ్రీ వేంకటాద్రీశ ।
పొరి పొరి జేసేరు నీకు పుష్పయాగము ॥ ॥ పూజలందరు ॥

\- - -